# 21- జుమా ఘనత, దాని సాంప్రదాయ మర్యాదలు

عن أبي هريرة ﷺ قال: قال رسول الله ﷺ: **خير يوم طلعت عليه الشمس يوم الجمعة، فيه خلق آدم وفيه أُدخل الجنة وفيه أخرج منها**

ప్రవక్త ﷺ ఉపదేశించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"సూర్యుడు ఉదయించే రోజుల్లోకెల్లా మహోన్నతమైన రోజు జుమా రోజు. అదే రోజు ఆదం అలైహిస్సలాం జన్మించారు. అదే రోజు స్వర్గంలో ప్రవేశించారు. అదే రోజు స్వర్గం నుండి బహిష్కరించబడ్డారు"**. (ముస్లిం).

عن أبي هريرة ﷺ قال: قال رسول الله ﷺ: **من توضّأ فأحسن الوضوء ثم أتى الجمعة فاستمع وأنصت غفر له ما بينه وبين الجمعة وزيادة ثلاثة أيام، ومن مسّ الحصا فقد لغا.**

ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"ఎవరైతే సముచిత రీతిలో వుజూ చేసుకొని జుమా నమాజు కోసం వచ్చి నిశబ్దంగా, శ్రద్ధతో ఖుత్బ (ప్రసంగం) వింటారో, ఈ జుమా నుంచి మరో జుమా వరకు, ఇంకా మూడు రోజులు ఎక్కువ వారు క్షమించబడుతారు. రాళ్ళు ముట్టి (లేక వాటితో ఆడి)నవాడు వ్యర్థ పని చేసినవాడగును.** (వ్యర్థ పని అనగా జుమా పుణ్యాం కోల్పోయాడు అని). (ముస్లిం).

عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله ﷺ: **الصلوات الخمس والجمعة إلى الجمعة ورمضان إلى رمضان مكفرات ما بينهن إذا اجتنبت الكبائر.** [مسلم]

**"ఐదు వేళలో చేసే నమాజులు, ఒక జుమా నుంచి మరో జుమా వరకు, రమజాను మరో రమజాను వరకు ఆ మధ్యలో జరిగిన పాపాలకు అవి విమోచనకారకులు అవుతాయి. అయితే పెద్ద పాపాల నుండి దూరంగా ఉండుట తప్పనిసరి."** అని ప్రవక్త ﷺ చెప్పారని, అబూహురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (ముస్లిం).

عن أبي هريرة رضي الله عنه أن رسول الله ﷺ ذكر يوم الجمعة فقال: **فيها ساعة لا يوافقها عبد مسلم وهو قائم يصلي يسأل الله شيئا إلاّ أعطاه إياه، وأشار بيده يقلّلها.**

ప్రవక్త ﷺ జుమా విషయం ప్రస్తావిస్తూ ఇలా చెప్పారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"ఆ రోజు ఓ ప్రత్యేక (శుభ) ఘడియ ఉంది. ఆ ఘడియలో ఎవరైనా ముస్లిం భక్తుడు నమాజు స్థితిలో అల్లాహ్ ను ఏదైనా వేడుకుంటే అల్లాహ్ అతని కోర్కెను తప్పకుండా తీరుస్తాడు".** ప్రవక్త ﷺ ఈ సంగతి చెబుతూ **"ఆ ఘడియ అతి స్వల్పంగా ఉంది"** అని చేత్తో సైగ చేశారు. (బుఖారి, ముస్లిం).

## విశేషాలుః

1- వారపు ఏడు రోజుల్లో జుమా రోజు ఉత్తమమైన రోజు.

2- జుమా నమాజు ఘనత. అది పాపాల క్షమాపణకు ఒక కారణం.

3- అందులో ఒక ఘడియ ఉంది. అందులో ఏ ముస్లిం భక్తుడైతే అల్లాహ్ తో దుఆ చేస్తాడో అతని దుఆ అంగీకరింపబడును.

## 22- జుమా నమాజుకు త్వరగా హాజరవటంలోని ఘనత - దాన్ని కోల్పోవటం గురించి హెచ్చరిక

﴿يَا أَيُّهَا الَّذِينَ ءَامَنُوٓا إِذَا نُودِيَ لِلصَّلَوٰةِ مِن يَوْمِ الْجُمُعَةِ فَاسْعَوْا إِلَىٰ ذِكْرِ اللَّهِ